# వివాహము అన్ని విషయములలో ఘనమైనది

వివాహము మొట్ట మొదటిగా ఏదెను వనములో దేవునిచే స్థాపించబడినది, దేవుడు స్త్రీ పురుషులను కలిపిన దినము దేవుని వాక్యంలో మొదటి వివాహము.

ఆదికాండము *2:22*
తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను.

నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదని:

ఆదికాండము *2:18*
మరియు దేవుడైన యెహోవానరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయ మును వానికొరకు చేయుదుననుకొనెను.

- ఒంటరి తనము దేవుని చిత్తము కాదు
- ఒంటరి తనము స్వయంకేంద్రీకృతమైన జీవితములోనికి నడిపిస్తుంది.
- వివాహము ఒంటరి తనము నుండి వేరు చేసి జీవితమును మరొకరితో పంచుకొనుటకును మరియు త్యాగపూరిత జీవితమును తెలియజేస్తుంది.
- సంతానము కలిగి నపుడు హృదయము మరింత సిద్ధపాడుటను నేర్చుకుంటుంది.

దేవుడు ఆరు దినములలో సృజించిన ప్రతిదీ చూచినపుడు అది చాలా మంచిదిగా నుండెను, కానీ నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదని తలంచెను.

*Gen 1:31* దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలమంచిదిగ నుండెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను.

> కానీ ఆదాము ఒంటరిగా ఉండుట మంచిగా లేదని అనెను.

ఆదాము ఒక సాదృశ్య రూపముగా మనకు ఒక మాటను చెప్పుట గమనించాలి.

> వధువు సిద్ధపడవలెను,
> ఆ తర్వాత మాత్రమే ఆమె వరుడైన క్రీస్తుతో కలసి పరిపాలించును.

*(Gen 2:23)* అప్పుడు ఆదాము ఇట్లనెను నా యెముకలలో ఒక యెముక నా మాంసములో మాంసము ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి అన బడును.

పౌలు భక్తుడు సంఘమును గురించి ఒక మాటను చెప్పుచున్నాడు

*Eph 5:30 -31 For we are members of his body, of his flesh, and of his bones.*

*31 For this cause shall a man leave his father and mother, and shall be joined unto his wife, and they two shall be one flesh.*

*Eph 5:30* మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై యున్నాము గనుక అలాగే క్రీస్తుకూడ సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు.

*Eph 5:31* ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరును ఏకశరీరమగుదురు.

ఏక శరీరముగా ఏకమగుట కాలక్రమేణా జరుగునది, ఇది ఒక దినములో మారిపోయే విషయము కాదు.

> ఆదాము హవ్వలు ఫలియించి అభివృద్ధి చెందాలన్నది దేవుని ప్రణాళిక.

కానీ మొదటి ఆదాము చేసిన పాపమునకు బదులుగా ఆదామును ఏదెను తోట బయట పెట్టిన దేవుడు.

రెండవ ఆదాము (యేసు క్రీస్తు) చూపిన విధేయతకు బదులుగా దేవుడు ఆ తోటను మన హృదయములోనికి తెచ్చాడు.

ఒక సంఘముగా, కుటుంబముగా, వ్యక్తి గతముగా మనము ఫలించాలి, ఆత్మ ఫలమును ఫలించాలి.

గలతీయులకు *5:22*

అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము.

ప్రేమించే భర్త, విధేయత కలిగిన భార్య దేవుడు స్థిరపరచిన వివాహము

*Ephe 5: 24*

సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను.

*25* పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి,

- క్రీస్తు సంఘమును ప్రేమించి తన ప్రాణమును అర్పించాడు

*Retired couple purchased the yacht*

*- They started living in the yacht*

*- one day they caught up in the Strom*

*- First they prayed for the safety of the boat but the Strom worsen*

*- Then they prayed to protect their lives Strom was worsened more*

*- But then Husband prayed Lord save my wife.*

**> మూడు పేటల త్రాడు త్వరగా తెగిపోదు!**

**ప్రసంగి *4:12***

**ఒంటరి యగు నొకనిమీద మరియొకడు పడినయెడల ఇద్దరు కూడి వాని నెదిరింప గలరు, మూడు పేటల త్రాడు త్వరగా తెగిపోదు గదా?**

**భార్య భర్త క్రీస్తుతో  అన్ని విషయములలో ఏకమగుట అవసరము.**

**> వివాహము అన్ని విషయములలో ఘనమైనది**

**ఒక భర్త ఒక భార్య దేవుని చిత్తము**

***Heb 13:4*  వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను; వేశ్యా సంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును.**